# ప్రార్థన అంశములు

1. విశ్వాసులందరిపైనా (ఎల్-షద్దాయిలోని) దేవుని ఆశీస్సులు కుమ్మరింపబడునట్లు ప్రార్థించండి.
2. దేవుని మహిమ కొరకు బహిరంగ సువార్తకు వెళ్ళుటకు ప్రభువు మనలను సిద్ధపరచునట్లు.
3. ఆయన పొలములో కోత పని కొరకు విస్తారముగా పనివారిని దేవుడు లేపుట కొరకు.
4. వ్యక్తిగతంగానూ, ప్రార్థన ద్వారా, కరపత్రికలు, బైబిలు పుస్తకాల ద్వారా సువార్త జరిగించడానికి దేవుడు విశ్వాసులను సిద్ధపరచి, అట్టి భారమును వారికి కలిగించునట్లు.
5. అనేక ప్రాంతాలు మరియు పల్లెలకు సువార్త చేరుటకు దేవుడు వారిని ముందుగా సిద్ధపరచునట్లు.
6. సంఘములోని ప్రతి ఒక్కరు పరిశుద్ధత కలిగియుండి, యజమానుని చేతిలో వాడబడు పాత్రలుగా ఉండుట కొరకై.
7. అంతము వరకు క్రీస్తును అనుసరించాలని, క్రీస్తులో ఎదగాలన్న కోరిక సంఘములో ప్రతి ఒక్కరూ కలిగియుండుట కొరకు.
8. దేవుని సన్నిధిని అనుభవించుట కొరకై ప్రతి ఒక్కరు సంఘమునకు క్రమముగా వచ్చునట్లు.
9. దేవుని వాక్యమును లోతుగా తెలిసికోవాలని, బోధను పొందుకోవాలన్న ఆశతో ప్రతి ఒక్కరూ మందిరానికి వచ్చునట్లు మరియు తాము నేర్చుకొన్నవాటిని ఇతరులతో పంచుకొనునట్లు.
10. విశ్వాసులు మందిరములో దేవుని చేత నియమింపబడిన పెద్దల అధికారమునకు లోబడి యుండునట్లు మరియు ఒకరికొకరు లోబడి యుండునట్లు.
11. విశ్వాసులు వాక్యమునకు విధేయులై, ఆత్మచేత నడిపింపబడునట్లు.
12. బాధ్యత గల సహోదరులు అభిషేకింపబడిన నాయకత్వము క్రింద ఉంటూ పరిశుద్ధాత్మ చేత నడిపించబడుట కొరకు.
13. విశ్వాసులందరూ ఆత్మచేత క్రమంగా నడిపించబడునట్లు.
14. శత్రువు యొక్క మోసపూరితమైన, యుక్తితో కూడిన పన్నాగములు సంపూర్ణముగా బంధింపబడి నాశనము చేయబడుటకై.
15. ప్రతి విశ్వాసి యొక్క ఆలోచన క్రీస్తుకు లోబడునట్లుగా చెరపట్టబడుటకై.
16. ప్రతి ఒకరిలోను, ప్రతి ఇంటిలోను దేవుణ్ణి మహిమపరచాలన్న కోరిక, ఆశ కలిగియుండునట్లు.
17. విశ్వాసులు తమ తప్పుల నిమిత్తము, తమ పాపముల నిమిత్తము పశ్చాత్తాప హృదయమును కలిగియుండునట్లు.
18. దేవుని వాక్యమును బోధించువారు, ధైర్యముగా, ఆత్మ అనుగ్రహించు స్వేచ్ఛతో వాక్యమును బోధించునట్లు.
19. తలాంతులు వెలికి తీయబడి దేవుని మందిరములో వాడబడునట్లు.
20. దేవుని ఇంటిలో పరిశుద్ధ వాతావరణము ఉండులాగున.
21. క్రీస్తు యొక్క సంపూర్ణతను ప్రతి విశ్వాసి అనుభవించునట్లు ప్రార్థించండి.
22. వాక్యమునకు ఏ మాత్రము ఎదురుచెప్పని సంపూర్ణ విధేయత ప్రతి విశ్వాసిలో చూడగలుగుట కొరకు.
23. దేవుని ఆత్మ అనేకుల హృదయాలను దేవుని వాక్యం ద్వారా ఒప్పింపజేసి దేవుని వైపునకు త్రిప్పునట్లు.
24. విశ్వాసుల ఆత్మీయ, శారీరక, వస్తురూపకమైన, వ్యక్తిగత, కుటుంబ, ఆర్థికపరమైన అక్కరలే గాక ఇంకా వేరే ఏ ఇతర అవసరాలైన ఫిలిప్పీ 4:19 ప్రకారము తీర్చబడుటకై.
25. కీర్తనలు 84:4 ప్రకారము దేవుని ఇంటి ద్వారా ఆశీర్వాదములు పొందుట, విశ్వాసులందరి అనుభవంలోకి వచ్చునట్లు.
26. నశించు ఆత్మల కొరకు, ఇతర అక్కరల కొరకు ప్రార్థించే భారము విశ్వాసులందరూ కలిగియుండునట్లు.
27. విశ్వాసులందరి ఇండ్లలో కుటుంబ ప్రార్థన జరుపబడునట్లు
28. ఈ క్రింద ఇవ్వబడిన లేఖన భాగములలోని దేవుని వాగ్ధానములను ఎత్తిపట్టుకొని అనారోగ్యంగా ఉన్నవారి కొరకు ప్రార్థనలు జరుపబడునట్లు - నిర్గమ 23:25; 15:26, కీర్తనలు 107:20, యిర్మీయా 30:17; 33:6, మార్కు 5:34, మలాకీ 4:2.
29. జీవిత భాగస్వాముల కొరకు ఎదురుచూస్తున్నవారు దేవుని చిత్తప్రకారము, దేవుడు సిద్ధపరచినవారిని పొందునట్లు ప్రార్థించండి.
30. మందిరానికి వస్తూ ఇంకా రక్షణ పొందని వారి కొరకు ప్రార్థించండి.

31. విశ్వాసులందరూ యేసుప్రభువు యొక్క మహిమ గల ప్రత్యక్షత కొరకు సిద్ధపడునట్లు.
32. ఎవరైతే తమ ఆత్మీయులను పోగొట్టుకొన్నారో వారు దేవుని ఆత్మ ద్వారా సంపూర్ణ ఆదరణ పొందునట్లు.
33. విశ్వాసులు శత్రువు యొక్క పన్నాగములను వివేచించి, గుర్తించులాగున ప్రార్థించండి.
34. అపవాది తంత్రములైన ద్వేషము, ఆత్మీయ అంధత్వము, నులివెచ్చనితనము, తప్పుడు బోధలు, తప్పుడు సిద్ధాంతాలు, లోకాచారములు, లోకమర్యాదలు, సహోదరుల మధ్య విభేదాలు, చెడు మాటలు మొదలగు వాటికి విశ్వాసులు దూరంగా ఉండునట్లు.
35. క్షమించే గుణం, సహించే గుణం విశ్వాసులు కలిగియుండుట కొరకై.
36. ప్రతి విశ్వాసి సిలువ యొక్క అర్థమును గ్రహించి, ఇష్టపూర్వకముగా సిలువను మోయుటకు సిద్ధపడులాగున.
37. విశ్వాసులు దేవుని ఇంటిలో తమకు తాముగా సమర్పించుకొని, నమ్మకముగా పని చేయునట్లు.
38. విశ్వాసులు దేవుని వాక్యమును చదువుటలోను, ప్రార్థించుటలోను ఎక్కువ సమయము గడుపునట్లు.
39. విశ్వాసులు మాదిరికరమైన జీవితాన్ని గడుపునట్లు.
40. విశ్వాసులు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టెవిరుచుటలోనూ, ప్రార్థనలోనూ నిలకడగాయుండునట్లు.
41. విశ్వాసుల హృదయాలలోనూ, వారి జీవితాలలోను దేవుని ప్రేమ పరిశుద్ధాత్మ ద్వారా కుమ్మరింపబడునట్లు.
42. విశ్వాసులు వారి అనుదిన జీవితములో దేవుని సన్నిధిని అనుభవించునట్లు.
43. (ఎల్-షద్దాయి) విశ్వాసులు ప్రతి పరిస్థితిలో జయజీవితాన్ని అనుభవించులాగున.
44. విశ్వాసులు నింద, దూషణ నుండి కాపాడబడుటకు శక్తి కలిగియుండునట్లు.
45. (ఎల్-షద్దాయి) విశ్వాసుల నుండి జీవజల నదులు ప్రవహించునట్లు ప్రార్థించండి.
46. దేవుని మంచితనము, నమ్మకత్వము కృప ప్రతి విశ్వాసి అనుభవించులాగున.
47. ప్రతి శ్రమ బాధ, నొప్పి, వ్యాధి ఏ ఇతర ఇబ్బంది అయినా దేవుని మహిమ కొరకే అనుభవించునట్లు.
48. (ఎల్-షద్దాయి) మందిరములో అనేకమైన ఆత్మీయ తండ్రులు, తల్లులు, కాపరులు, బోధకులు లేపబడుట కొరకు ప్రార్థించండి.
49. విశ్వాసులు పరిచర్య చేసే విషయంలో దైవికమైన భయము క్రింద స్థిరముగా నుండి, పరలోక దర్శనములకు, పిలుపునకు విధేయులైయుండునట్లు.
50. మందిరములోని విశ్వాసులందరూ ఆత్మీయ క్రమశిక్షణ కలిగియుండునట్లు.
51. విశ్వాసులందరూ దేవుని చిత్తమేమిటో గ్రహించి, సంపూర్ణతలోనికి నడిపించబడునట్లు.
52. విశ్వాసులు ఒకరియెడల ఒకరు ప్రేమ కలిగి, ఒకరినొకరు ఆదరించుకొనువారుగా ఉండునట్లు.
53. విశ్వాసులు నిరీక్షణయందు ఓర్పును, ప్రేమ చూపుటయందు ఆసక్తిని, విశ్వాసము క్రియ జరిగించుటయందును అనుభవము గలవారైయుండునట్లు.
54. విశ్వాసులు లేఖనములను పరిశోధించుటయందు శ్రద్ధగలవారై, సత్యమును గ్రహించుటలో ఆసక్తిగలవారైయుండునట్లు.
55. 'దేవుని వాక్యము' మరియు 'యేసుప్రభువు' అను బలమైన పునాది మీద విశ్వాసుల జీవితాలు కట్టబడియుండునట్లు.
56. విశ్వాసులు చేయు పరిచర్య అంతటిలో దేవుని చిత్తప్రకారము, ఆత్మద్వారా కలుగు వివేకముతోను, జ్ఞానముతోను, నింపబడి నడిపించబడునట్లు.
57. విశ్వాసులు దేవుని శక్తిచేత ప్రతివిధమైన దుష్టత్వము నుండి కాపాడబడునట్లు.
58. విశ్వాసులు ప్రార్థన జీవితాన్ని కలిగియుండి, మంచి సాక్ష్యము కలిగియుండునట్లు.
59. విశ్వాసులు దైవికమైన ప్రేమ విషయమందు, సత్క్రియల విషయములలోనూ ఒకరినొకరు పురికొల్పబడునట్లు.
60. విశ్వాసులు గొర్రెపిల్ల రక్తప్రోక్షణ క్రింద స్థిరంగా నిలిచియుండునట్లు.
61. దేవుని సేవకు ఎవరైతే పిలువబడ్డారో వారు సహనముతోను, నమ్మకంగాను పనిచేయునట్లు.
62. ప్రభువు చిత్తమైతే ప్రతి నెలా ప్రత్యేక కూడిక కలిగియుండునట్లు.

63. ప్రభువు చిత్తమైతే ప్రతి నెలా ప్రత్యేక సహోదరీల కూడిక కలిగియుండునట్లు.

64. సండేస్కూల్ పరిచర్య కొరకు, పిల్లలు మరియు ఉపాధ్యాయుల కొరకు (ఎల్-షద్దాయిలోని), అంతయ్యకాలనీ, సైనిక్‌నగర్, భరత్‌నగర్, అశోక్‌మణిపూరి కాలనీ, జె.జె. నగర్ కాలనీ, విజ్ఞాన్ విద్యానికేతన్ హైస్కూల్, మధురానగర్, సాయికాలనీ, డెంటల్ కాలేజిలలో జరిగే పిల్లల పరిచర్య కొరకు ప్రార్థించండి.

65. ఉద్యోగాల నిమిత్తము ఎదురుచూస్తున్న వారి కొరకు, ఆర్థిక సమస్యల గుండా వెళ్తున్న వారి కొరకు ప్రార్థించండి.

66. కొందరు విశ్వాసులు ఆఫీసులలో ఎదుర్కొంటున్న సమస్యల కొరకు ప్రార్థించండి. మరియు కొందరు విశ్వాసులు ఆదివారము ఉద్యోగానికి వెళ్ళవలసిన పరిస్థితి నుండి విడిపించబడటానికై ప్రార్థించండి.

67. రాజకీయ నాయకులు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేయు అధికారుల రక్షణ కొరకు ప్రార్థించండి.

68. హెబ్రోనులోనూ, కొన్ని ఇతర మందిరాలలోనూ తలెత్తుతున్న నాయకత్వ సమస్యలు మరియు ఇతర ఇబ్బందుల కొరకై ప్రార్థించండి.

69. జంట నగరాలలోనూ, రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంఘాలన్నింటి కొరకై ప్రార్థించండి.

70. పిల్లల ద్వారా, జీవిత భాగస్వాముల ద్వారా కఠినమైన పరిస్థితులనెదుర్కొంటున్న కుటుంబాల కొరకై ప్రార్థించండి.

## సంఘ సంవత్సర వాగ్దానములు

**2020** - మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి - ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను. మత్తయి 17:21

**2019** - ... మీ నమ్మికచొప్పున మీకు కలుగునుగాక... మత్తయి 9:29

**2018** - అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను. అతడు నా నామము నెరిగినవాడు గనుక నేనతని ఘనపరచెదను. కీర్తనలు 91:14

**2017** - నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని నేడు నేను నీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలన్నిటిని అనుసరించి నడుచుకొనినయెడల నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్నుహెచ్చించును. ద్వితీయోపదేశకాండము 28:1

**2016** - నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు; ఇదే యెహోవా వాక్కు. యిర్మీయా 29:11

**2015** - ఇవి జరిగిన తరువాత యెహోవా వాక్యము అబ్రామునకు దర్శనమందు వచ్చి - అబ్రామా, భయపడకుము; నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగునని చెప్పెను. ఆదికాండము 15:1

**2014** - నీకు అత్యధికముగా సంతానవృద్ధి కలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును, రాజులును నీలో నుండి వచ్చెదరు. ఆదికాండము 17:6

**2013** - నీవు భూదిగంతములవరకు రక్షణార్థముగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను. అపొస్తలుల కార్యములు 13:47
నీవు భూమిలో విత్తుటకు నీ గింజలకు కావలసిన వాన ఆయన కురింపించును. భూమి రాబడియైన ఆహారద్రవ్యమిచ్చును. అది విస్తార సార రసములు కలదైయుండును. ఆ దినమున నీ పశువులు విశాలమైన గడ్డిబీళ్లలో మేయును. యెషయా 30:23

**2012** - వారికీలాగున జరుగును. వారు వేడుకొనకమునుపు నేను ఉత్తరమిచ్చెదను, వారు మనవి చేయుచుండగా నేను ఆలకించెదను. యెషయా 65:24

**2011** - మరియు ఇక కుళ్ళుపట్టకుండ ఆయనను మృతులలో నుండి లేపుటనుబట్టి - దావీదునకు అనుగ్రహించిన పవిత్రవమైన వరములను మీకనుగ్రహింతును, అవి నమ్మకములైనవని చెప్పెను. అపొస్తలుల కార్యములు 13:34

**2010** - తాను మీకు విధించిన శిక్షను యెహోవా కొట్టివేసియున్నాడు; మీ శత్రువులను ఆయన వెళ్లగొట్టియున్నాడు; ఇశ్రాయేలుకు రాజైన యెహోవా మీ మధ్య ఉన్నాడు, ఇక మీదట మీకు అపాయము సంభవింపదు. జెఫన్యా 3:15

**2009** - నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రముల వలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను; నీ సంతతివారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు. ఆదికాండము 22:17

**2008** - ... నేను నా నామమును జ్ఞాపకార్థముగానుంచు ప్రతి స్థలములోను నీ యొద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెదను. నిర్గమకాండము 20:24

**2007** - దేశమా, భయపడక సంతోషించి గంతులు వేయుము, యెహోవా గొప్పకార్యములు చేసెను. యోవేలు 2:21

**2006** - ప్రభువు హస్తము వారికి తోడైయుండెను గనుక నమ్మిన వారనేకులు ప్రభువు తట్టు తిరిగిరి. అపొ. కా. 11:21

**2005** - ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను. అపొస్తలుల కార్యములు 2:47

**2004** - ... పురుషులును స్త్రీలును అనేకులు మరియెక్కువగ విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి. అపొ. కా. 5:14

**2003** - అల్ఫాయు ఓమెగయు నేనే. వర్తమాన భూతభవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు. ప్రకటన 1:8

**2002** - ... తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను. యోహాను 20:21

**2001** - అయితే ప్రభువు నమ్మదగినవాడు; ఆయన మిమ్మును స్థిరపరచి దుష్టత్వము నుండి కాపాడును.
2 థెస్సలొనీకయులకు 3:3

**2000** - నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను. యెహోషువ 1:3

**1999** - నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధము వర్ధిల్లదు. యెషయా 54:17

**సంఘము అభివృద్ధి చెందుతూ ముందుకు సాగిపోవుటకు మూలాధారమైన వాగ్దానములు**

ప్రకటన 21:5; 1:8 - నిర్గమకాండము 33:14; 34:10 - యోబు 8:5-7 - యెహెజ్కేలు 36:11; 36:34-36; యెషయా 54:2, 3; 60:21, 22; 61:9 - జెకర్యా 6:15 - ద్వితియోపదేశకాండము 1:4